

గండ్ర వెంకటరమణారెడ్డికి స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ శ్రేణులు



బీసీ కాలనీలోని మటన్ షాపులో ప్రచారం చేస్తున్న గండ్ర

# నిండు మనసుతో దీవించండి

- భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపించండి
- బీసీ కాలనీ మోడల్‌గా అభివృద్ధి చెందుతోంది
- మ్యానిఫెస్టోను ప్రణాళికతో అమలుచేస్తాం
- ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర

భూపాలపల్లి రూరల్, నవంబర్ 9 : 'మీ కష్టాలు, కన్నీళ్లు తెలిసిన వ్యక్తిని.. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే నిండు మనసుతో దీవించండి.. భారీ మెజార్టీతో మరోసారి అసెంబ్లీకి పంపించండి' అంటూ బీఆర్ఎస్ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మున్సిపాలిటీలోని 9వ వార్డు బీసీకాలనీ, వెంగళరావు వెంచర్, హైటెక్ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. మహిళలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ 9వ వార్డులోని తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలన్నింటినీ రూ.160 కోట్లతో తీర్చినట్లు తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో బీసీ కాలనీ మోడల్ కాలనీగా అభివృద్ధి చెందుతున్నదని, కాలనీ పరిసర ప్రాంతాల్లో మెడికల్ కాలేజీ, మార్కెట్, ఆయుష్ కాలేజీ, సింగరేణి క్వార్టర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 9వ వార్డులో మిగిలిన అభివృద్ధి పనులన్నింటినీ ఎన్నికల తర్వాత పూర్తి చేస్తానని, సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రణాళికతో అమలు చేస్తామని అన్నారు. ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మొగిలి, పైడిపల్లి రమేశ్, బుర్ర రాజు, భూక్యా శ్రీరామ్, పిల్లి వేణు, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో ఆరు నామినేషన్లు దాఖలు

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 9(నమస్తే తెలంగాణ) : భూపాలపల్లి అసెంబ్లీ స్థానానికి గురువారం ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థిగా గండ్ర వెంకటరమణారెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా మంతెన సంపత్, రవి పటేల్, జన శంఖారావం పార్టీ నుంచి ఎస్ అఖిల్‌రెడ్డి, భారత్ డెవలప్ పార్టీ నుంచి చేపూరి ఓదెలు యాదవ్, భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎస్ రమేశ్ గుప్తా తమ నామినేషన్లను రిటర్నింగ్ అధికారి రమాదేవికి సమర్పించారు.



మహిళకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న నాయకులు

## జోరందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

రేగొండ, నవంబరు 9 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. టౌన్ అధ్యక్షుడు కోలెపాక భిక్షపతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మోడెం ఉమేశ్‌గౌడ్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎంపీటీసీ మైస సుమలత, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామాల పాపిరెడ్డి, గోగుల చంద్రాకర్‌రెడ్డి, సుమన్‌రెడ్డి, గుంటోజు కిషన్ తదితరులు పాల్గొన్నారు.



రేగొండ : కొడవటంచలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

## ఆలయాల్లో గండ్ర దంపతుల పూజలు

రేగొండ, నవంబరు 9 : లక్ష్మీనరసింహస్వామి ఆశీర్వాదంతో తాను మరోసారి భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని బీఆర్ఎస్ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం నామినేషన్ వేయడానికి ముందు మండలంలోని కొడవటంచ ఆలయానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతితో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు నామినేషన్ పత్రాలను స్వామి వారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గండ్ర దంపతులను ఆశీర్వదించారు. వారివెంట మోడెం ఉమేష్‌గౌడ్, ఇంగె మహేందర్, సాయిని విజయ, ముత్యంరావు, కుందూరు ఉమాదేవి, అంకం రాజేందర్, నడిపెల్లి విజ్జన్‌రావు, సామాల పాపిరెడ్డి, మైస భిక్షపతి, కొల్గూరి రాజేశ్వర్‌రావు, కుందూరు విద్యాసాగర్‌రెడ్డి ,కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, కుసుంబ రంజిత్, నడిపెల్లి శ్రీనివాస్‌రావు, కోలెపాక భిక్షపతి, గంజి రజినీకాంత్, కట్లు మధుసూదన్‌రెడ్డి, గంపల లింగయ్య తదితరులున్నారు.

**చెల్పూర్ శివాలయంలో..**

గణపురం : బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థిగా గండ్ర వెంకటరమణారెడ్డి నామినేషన్ వేసిన సందర్భంగా గురువారం మండలంలోని చెల్పూర్ శివాలయంలో జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర యూత్ నాయకుడు గండ్ర గౌతంరెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



పండ్లు పంపిణీ చేస్తున్న పవన్‌కల్యాణ్


శాయంపేట, నవంబర్ 9 : ఏబీఎస్ఎఫ్ (అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య) ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కల్యాణ్ ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణి చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాలతో పాటుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. విద్యార్థి సమస్యల పైన ఏబీఎస్ఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాకేశ్, నరేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గండ్ర సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

శాయంపేట, నవంబర్ 9 : మండలంలోని పత్తిపాకకు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో గురువారం పార్టీలో చేరారు. భూపాలపల్లిలో జరిగిన కార్యక్రమంలో పత్తిపాక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కు చెందిన గుమ్మడి రమేశ్, గజ్జి శ్రీనివాస్, కుమార్, రాజు, మనోజ్, గోవర్ధన్, వంశీ, అజయ్, ఆశిక్, నాగరాజు, తుడుం బాబు, పల్లెబోయిన రామకృష్ణ, రషీద్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి గండ్ర గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పత్తిపాకలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఆయనకు మద్ధతుగా నిలిచేందుకు బీఆర్ఎస్‌లో చేరినట్లు సర్పంచ్ రాజిరెడ్డి తెలిపారు. మరోసారి ఎమ్మెల్యేగా గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపిస్తే పత్తిపాక ఇంకా అభివృద్ధి జరుగుతుందని, అందరూ గులాబీ జెండా కిందకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి తన గెలుపు కోసం కృషి చేయాలని గండ్ర కోరారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వైఎస్ఆర్‌సీపీ మండలాధ్యక్షుడు..**

రేగొండ : మండల వైఎస్ఆర్‌సీపీ మండలాధ్యక్షుడు పల్లెబోయిన తిరుపతి గురువారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సమక్షంలో పార్టీలో చేరారు. ఆయనతో పాటు 20 మంది కార్యకర్తలకు జిల్లా పార్టీ కార్యాలయంలో గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందన్నారు.



శాయంపేట : పార్టీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే గండ్ర, సర్పంచ్ రాజిరెడ్డి



రేగొండ ; బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో గండ్ర జ్యోతి

## బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర నామినేషన్‌కు తరలిన శ్రేణులు

రేగొండ, నవంబరు 9 : బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి నామినేషన్ వేసిన సందర్భంగా రేగొండ, గోరికొత్తపల్లి మండలాలకు చెందిన పార్టీ శ్రేణులు వేయి మందికిపైగా భూపాలపల్లికి తరలివెళ్లారు. రేగొండ మండల కేంద్రానికి అన్ని గ్రామాల కార్యకర్తలు తరలిరాగా పార్టీ మండలాధ్యక్షులు మటిక సంతోష్, అంకం రాజేందర్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు మోడెం ఉమేశ్‌గౌడ్, మైస భిక్షపతి, కుందూరు విద్యాసాగర్‌రెడ్డి, సామాల పాపిరెడ్డి, కోలెపాక భిక్షపతి, కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, రాజయ్య, పాతపెల్లి సంతోష్, గంజి రజినీకాంత్ పాల్గొన్నారు

**టేకుమట్ల నుంచి..**

టేకుమట్ల : బీఆర్ఎస్ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం నామినేషన్ వేయగా, మండలం నుంచి నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, ఉద్యమకారులు ద్విచక్రవాహనాలు, కార్లలో తరలివెళ్లారు. రమణారెడ్డికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లారెడ్డి, జడ్పీటీసీ తిరుపతిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీగా భూపాలపల్లికి తరలివెళ్తున్న పార్టీ శ్రేణులు

## గండ్రను గెలిపించి అభివృద్ధికి సహకరించండి

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

గణపురం, నవంబర్ 9 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని ఆశీర్వదించి కారుగుర్తుకు ఓటువేసి అభివృద్ధికి సహకరించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఓటర్లను కోరారు. గురువారం మండలంలోని నగరంపల్లిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి మరింత ముందుకు వెళ్లాలంటే బీఆర్ఎస్‌ను ప్రజలు ఆశీర్వదించాలన్నారు. కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధి అంటే తెలియదని, నాయకులను తిట్టడమే వారి నీచ చరిత్ర అన్నారు. గణపురం మండలం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌కు ఓటువేయాలని, ఎమ్మెల్యేగా వెంటరమణారెడ్డిని గెలిపించాలని జ్యోతి కోరారు. కార్యక్రమంలో భూపాలప ల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మండలాధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.